గోలకొండ పత్రిక

[illegible], గురువారము ఆదివారము [illegible] అర్ధవార జాతీయ పత్రిక

రహస్య
(ఉర్దూ భాషలో)
రహస్య విషయాలూ, ఆర్థిక, రాజకీయ, సాంఘిక, విద్యా, వైజ్ఞానిక, కర్షక, కార్మిక, రజాకార్ల, మొదలగు విషయాలు వివరంగా వ్రాయబడ్డాయి.
హైదరాబాద్ బుక్ డిపో
సుల్తాన్ బజారు
హైదరాబాదు - దక్కన్

102974

[illegible] | తారణ సం. ఆషాఢ శు. ౨ | ౧౯-౬-౧౯౪౪ | గురువారము | [illegible] సంచిక ౧౮

చెర్బర్గు ఆక్రమణ ప్రారంభమైనది

జర్మనులు భీకరముగా పోరుపోతున్నారు

లండన్ జూన్ ౨౦

[illegible] మూడు దినముల క్రిందట గాలి సరిగా లేనందున వచ్చు శ్రీనుయుద్ధరంగములో చెప్పదగిన పోరాట మేలేకుండా యుండి రెండు పక్షముల వారును ఒక పెద్ద యుద్ధమునకు తయారీలు చేయుచున్నట్లు వార్తలు వచ్చి యుండెను. [illegible] అయినప్పటికి అమెరికన్ సైన్యాలు [illegible] సెంట్ క్వేన్ అనే ప్రదేశాన్ని పట్టుకొంటూ ముందాపు చేశ్బ [illegible] ద్వీపకల్పము యొక్క పశ్చిమతీరము చేరిపోయినవి. మిత్రమండలివారి దళములు [illegible] ర్మడీయుండలి టిల్లీకిముర్పు గానున్న [illegible] గ్రామములను ప్రభూతముగా [illegible] ఇసిగ్నీ అనే ప్రదేశమునుండి దక్షిణముగా పెర్ దగ్గరకు వచ్చినవి. మిత్రమండలి [illegible] ప్రదేశములో, [illegible] మూర్పున్న ఒక ముఖ్యమైన ప్రదేశాన్ని గూడా మిత్రమండలివారు వశము చేసుకొని ౨౦౦ మందిని ఖైదీలుగా పట్టుకొన్నారు. చెర్బర్గు ద్వీపకల్పాన్ని [illegible] చీల్చడానికి అమెరికన్ సైన్యాలు తీవ్ర ప్రయత్నము చేయటము చూచి జర్మనులు మెల్లగా దక్షిణమునకు సర్దుకొన [illegible]. ఈ సమయాన్ని కనిపెట్టి అమెరికాం [illegible] డవ దళమువారు ముందుకు తీసుకొనివెళ్లి [illegible] పనిని పూర్తి చేశారు. ఈ ద్వీపకల్ప [illegible] మైళ్ళ వెడల్పుగల భూభాగము మిత్ర మండలివారికిచే జిక్కిపోయినది. ఇంతవరకు యీ యుద్ధసంకర్షణములో ౩౫౦౦ మంది [illegible] ఖైదీలుగా తీసుకోబడినారు. [illegible] భీకరముగా [illegible] డగా, చెర్బర్గు ద్వీపకల్పములో [illegible] సైనికులు గుండె చెదరి [illegible]. ఈ ద్వీపకల్పము యొక్క [illegible] యిప్పటికుండే ప్రారంభమైన [illegible] యింకా [illegible] మైళ్ళదూరం [illegible] డి. జర్మనులు చెర్బర్గుకు దాటి [illegible] మైళ్ళ అవతలివరకూ మిత్రమండలి [illegible] ఆపేక్షణా లేవీ కనుబడడము లేదు. చెర్బర్గుకు నౌకాశ్రయాలు చాలా [illegible], భూరక్షణల సంగతి తెలియదు. ఈ నౌకాశ్రయాన్ని గూడా జర్మనులు ఖాళీ చేసేందుకు [illegible] లేవీ ముఖ్యముగా కనబడటము లేదు గాని, ఒక జర్మను కాన్వాయి [illegible] వెళ్ళటం చూచారు. [illegible] వార్తల్లో చెర్బర్గుకందు మిత్రమండలి వారికి చిక్కిన భాగమునకు దక్షిణ భాగాన్ని రక్షించుకోవడానికి [illegible] అవసరము చాలా ఉన్నదని తెలిపి [illegible] మిగతా ప్రదేశాల్లో యున్న జర్మను సైన్యాలు [illegible] వదలివెళ్ళి [illegible] బ్రిటిష్ సైన్యాలు టిల్లీ పట్టణమీద్యుల్లో [illegible] ము చేసున్నట్లున్నా, మిగతా సై[illegible] గ్రామాల నన్నిటినీ వశము [illegible] వార్తలను బట్టి తెలుస్తున్నది.

దూరదేశమున పిచ్చి[illegible] రాయిమాదిరిగా ఒక [illegible] లేకుండా, శక్తి [illegible] పోయేదాక అక్కడ విరుచుకొని పడేది. ఇది వేయదగ్గసులం యుండి [illegible] దక్షిణ ఉండదు. దీనివల్లనే త్రుప్పు మనకు కలిగి[illegible] యొక్క [illegible] నష్టమును [illegible] దక్షిణ ఇంగ్లాండు [illegible] ఒక పట్టణములందు ఒక హోటలులో భోజనాలు చేస్తూ [illegible] ఒక భూతవిమానమువచ్చి పడ్డది. చాలామందికి అపాయ [illegible] టుంది విటిసుండి రక్షణకోసమై మూలబడియున్న విమాన ధ్వంసక శతఘ్నుల సన్నిటిని ఇంగ్లండుతీరముపై [illegible] పెట్టుకొన్నారు పరిశోధకులుగూడా యీ భూతవిమానాలకు [illegible] ఈభూతవిమానాలను [illegible] జర్మను [illegible] ఉపయోగిస్తారనేమాని "చికాగో డెయిలి న్యూసు" అనేపత్రిక వ్రాస్తున్నది.

ఫిన్లాండుయుద్ధము

మాస్కో జూను ౧౯

సొవ్యెటుదళములు యీ [illegible] మానర్‌హీంలైను [illegible] వైబర్గునిదికి దాడివెడలినవి పైనుంచి విమానములు [illegible] భయంకరమైన శతఘ్నులు దెబ్బతీస్తుంటే ఫిన్ను సైన్యాలు గుండె లవిసిపోతున్నవి, ఫిన్లాండుకు వైబర్గుపట్టణం [illegible] నివిని [illegible] చేసుకొనుటకై మూడుమ్రోవలనుండి రష్యనులు ప్రయత్నాలు చేస్తున్నారు.

ముత్తమువిూద ఫిన్నులుగూడా చాలాతీవ్రముగానే [illegible] పాగిస్తున్నట్లున్న జర్మనులను [illegible] సహాయములేనిగా [illegible] లేదని తెలుస్తున్నది.

ఇటలీరంగము

ఇటలీ [illegible] ఎల్బా అనే ద్వీపము మిత్రమండలి హస్తగతమైనట్లు రూఢిగా తెలుస్తున్నది. జూను [illegible] వ తేదీ [illegible] మిత్రమండలి వారి ఎనిమిదవదళం ఇటలీకి మధ్యనున్న పెరూగియాను సమీపించినట్లు అల్జీర్సు రేడియో వార్త చెప్పుచున్నది. ఐదవ దళము [illegible] గ్రాసెట్టోకు పదిమైళ్లు ఉత్తరముగా పురోగమనము సాగిస్తున్నారు.

చైనాకు అపజయం

చుంకింగ్, జూన్ ౨౦

[illegible] రాష్ట్రమునకు రాజధాని పట్టణమగు చాంగ్షాను జపానువారు పట్టుకొన్నట్లు చైనా [illegible] ప్రకటనవల్ల తెలుస్తున్నది.

జరనుల భూతవిమా[illegible] గడబిడలు

లండన్ జూన్ ౨౦

మంచినీరు పెట్టాను భూ[illegible] సులు వీటిని ఉపయోగించుటాకి [illegible] ప్పటినుండి యింకపను [illegible] భాగమునిూదికి ఎడతెరపిలేకుండా [illegible] తూనేయున్నవి. వీటిని పడిపెంచుకు [illegible]

ఖమ్మం లోకల్ ఫండు

(స్వ. వి.) ఖమ్మం ౧౮- అమర్బాద్

ఈ సంవత్సరము నీటికి [illegible] రాసంత యిబ్బంది వచ్చింది, కానిదంత కలిగినలోకల్ ఫండు వారు వెంటనే పురమందుగల బావులని త్రవ్వి పూడికతీయించి నీటి యిబ్బందులు తొలగించడానికి ప్రయత్నించారు.

కలవ ఆడ్డీలు పురములోనే నివసించు యిండ్లమధ్యగా దాదాపు ౨౦వరకు గలవు. వాటన్నిటినీ లోకల్ ఫండువారు పూరిపెల్లపట వెంకటగిరిరోడ్డు ప్రక్క పెద్దపెద్ద ప్లాటు వేసి పీటన్నిటినీ అక్కడకు పంపుచున్నారు. శ్రీ సుర్వల అక్షయలింగంగుప్త వీరవెల్లిసూరయ్య గారల మడీలు అప్పుడే నూతన పాట్లులోనికి చేరు చున్నవి.

ఎర్రగుంటయందు పాడుపడియుండు [illegible]మైన పదర్శలో లేనందున అనారోగ్యకరముగానున్నదని గ్రహించి శ్రీ దువ్వల్ సాహెబ్ గారు వాటిని తగినంత విశాలముగా వెడల్పైనరోడ్లు సౌకర్యంతో పునర్నిర్మాణము గావించ చేయుచున్నారు.

మక్కామదీనాలకు హైదరాబాదునుండి సహాయము

అరేబియా దేశములోని ముస్లిం పవిత్రస్థలాలగు మక్కామదీనా అను పట్టణాలయొక్క ముస్లిం మతసంస్థలకు శాశ్వతముగా సహాయము [illegible] జరుగుతూ ఉండుటకు ఒక ప్రణాళికను ఖాన్ బహద్దర్ అహ్మదు అల్లాఉద్దీనుగారు వేసినారు, అదేమనగా హైదరాబాదునగరములో నవాబు సాలార్జంగు బహద్దరుగారి దేవిడిమొదుబనున్న విశాలమగు సర్కారీభూమిపై దుకాణములకు ౧౫ లక్షలు పెట్టి తానుకట్టించును. అట్టిదుకాణాలకు కిరాయిలకివ్వరు. ఆకిరాయిలు ఏటేట ౧౫౦౦౦రూ|| వరకు వచ్చును, ఆదాయాన్ని ఏటేట మక్కామదీనాలోని సంస్థలకు పంపివేయుము దురు. అట్టి ఆదాయము పరిపాలనను విచారించుకొనుటకొక సమితిని ఏర్పాటుచేయుదురు. అయితే ఇవన్నీ చేయుటకు మూలము సర్కారీభూమి కావలెను. అది చాలా విలువయగు భూమి. వేలంవేస్తే చాలాచాలా ధర కలుగును, అందుచేత దానధర్మముగా కావున ము ఘనత నిజాం ప్రభువు గారి ఫర్మాను ద్వారా ఆస్థలదానమును అల్పమగు వెలకు ఖాన్ బహద్దరు గారికి అమ్మివేసినారు- ఇక దాని నిర్మాణములు జరుగును-

తాజెడ్డ హోటి వసంతా చెరుస్తుంది

వాషింగ్టన్ జూన్ ౧౫

ప్రపంచమంతటి ప్రజలందరూ స్వతంత్ర చతుష్టయాలు [illegible] శ్యాలంకానాలి, లేకపోతే ఎవ్వరుగూడా [illegible] స్వాతంత్ర్యాన్ని అనుభవించలేరు' అని రూజ్వెల్టుసతి [illegible] సందర్భమున ఒక [illegible] ఉపన్యాసంలో చెప్పినది,

యుద్ధానంతరము, యుద్ధములో పాల్గొన్న [illegible] యిండ్లకు వచ్చినతర్వాత వారే ఆశయాలతో పోరాటము సాగించారో అవి తమకేమవర్గాలకు లభించునట్లు చూచుకొంటారు. ప్రపంచస్వాతంత్ర్యం కోసం మనం పనిచేయ నిశ్చయించుకున్నట్లయితే, చిన్నాపెద్దా భేదము లేకుండా అన్ని దేశములతోకలిసి అనుకూలాశయ సాధనకు మార్గాలు వెదకాలి. అట్టిసందర్భాలలో మానవుని గౌరవముగా, బతుకుటకు కనీసము అవసరమగుస్వతంత్ర పరిమాణమును నిర్ణయము చేసి, తరువాత అభివృద్ధిపొందుటకు అనుకూలములున్నవని రూపించాలి. ప్రపంచశాంతి స్థాపనకు యింతకంటె నిశ్చయమైన మార్గమింకొకటి లేదని ఆమె చెప్పినది.

భారతీయుల బంగారు

[illegible]

గడచిన మార్చి నెలాఖరుతోనుగురకు భారతదేశము సుమారు ౩౫ కోట్లు పౌనులు ఋణపడియుండెను. ఆ ఋణము గడచిన [illegible] అంతటా [illegible] కోట్లు [illegible] పౌనులు [illegible] ఇది యిటీవల నోట్లు వేసిన దాని [illegible] రిజర్వుబ్యాంక్ ఆఫ్ యిండియాకు [illegible] సుమారు [illegible] కోట్లు పౌనులు. అవి యిప్పుడు సుమారు ౪౪ కోట్లన్నర పౌన్లు అగుటయే గాక, వెండి రూపముగా ౪ కోట్లు పౌనులు గూడా యున్నవి అని ఆర్థిక శాఖామంత్రి సర్ జాన్ ఆండర్సనుగారు కామనుసభలో 'యుద్ధానంతరము బ్రిటను ఇండియాకు ఏమి బాకీయుండెను [illegible] ఇండియాకు బ్రిటను ఎంత బాకీయున్నది? యీ బాకీలను [illegible] తీర్చుకొనుటకు వీలున్నదా?' అన్న ప్రశ్నకు సమాధానము గా చెప్పిరి.

గమనించండి

అర్గోసుటాకీసులో శుక్రవారమునుండి జగదీశ్ ఫిలిమువారి

సత్యభామ

నడుస్తుంది. ఫిలిము అకస్మాత్తుగా మారినది.

'ఎక్కువ ఆహారాన్ని పండించుడు'

అను ఉద్యమమునకు తోడ్పడుటకై చేసిన యేర్పాట్లు

(౧) ఖారిజ్ ఖాతా, పోరంబోకు భూములపై ఆహారధాన్యములు పండించినచో పన్ను సగము తగ్గింపబడినది. పెక్కు జిల్లాలలో బంజరిభూములు వేలముగాని, ధరగాని లేకుండా నిమ్నజాతులకు తెగలకు పట్టాపై యిచ్చుటకు అంగీకరించినారు-

(౨) ప్రాజెక్టుల క్రింద పల్లపుభూములకు మొదటి సంవత్సరము పన్ను వేయబడదు- రెండవ సంవత్సరము పల్లపుపన్నులో నాల్గవవంతును, మూడవసంవత్సరము సగముపన్నును, నాల్గవసంవత్సరము ముప్పాతికపన్నును, ఐదవసంవత్సరము పూర్తిపన్నును విధింపబడును

(౩) చవిటిభూమి మెంపుడుభూమి బాగుచేసుకొనువారికి ప్రత్యేక రియాయితు లివ్వబడును-

(౪) గడచిన రెండేండ్లలో వ్యవసాయశాఖవారు విత్తనములకును, ఎరువులకును రైతులకు తక్కావీ ఋణములరూపమున ౩౭ లక్షలరూపాయల నిచ్చిరి. ఈపుడు రైతులకు తక్కావీ ఋణము లిచ్చుటకై ౩౧ లక్షలరూపాయలు ప్రత్యేకింపబడినవి.

(౫) రాజ్యములో బంగాళాదుంప (ఆలుగడ్డ) పండించుటకై ప్రభుత్వంవారు ఒక ప్రత్యేక ప్రణాళికకై ధనము వెచ్చించుచున్నారు-

(౬) కూరగాయలు పండించుటకయి మూడులక్షల రూపాయలు ఖర్చగు ఒక ప్రణాళికను ప్రభుత్వమువారు మంజూరు చేసినారు

(౭) సామ్రాజ్యవ్యవసాయక పరిశోధక మండలివారి సహకారములతో పట్టణముయొక్క చెత్తచెదరమునుండి ఎరువు తయారుచేయు పని అప్పుడే ప్రారంభమయినది- ఆహారదినుసులు కూరగాయలు పండించు రయితులకు ఈ ఎరువు ఇవ్వబడును

(౮) రాజ్యములో వివిధప్రాజెక్టులక్రింద సాగుచున్న వ్యవసాయమును గూర్చి ప్రభుత్వమువారు ప్రత్యేకశ్రద్ధ తీసుకొనుచున్నారు నిజాంసాగరు ప్రాజెక్టుక్రింద వ్యవసాయము అభివృద్ధిచేయుటకయి సాలుకు ౫ లక్షల రూపాయలు మంజూరుచేయబడినది

(౯) పత్తి వేరుసెనగ పండించినవారిపయి ఎక్కువపన్ను విధింపబడును పత్తి పండించినవారిపయి రెండింతలపన్నుయు వేరుసెనగ పండించినవారిపయి మూడంతలపన్నుయు విధింపబడును వ్యాపార పంటలను ఆహారపంటలతో ప్రభుత్వమువారి లెక్కప్రకారము కలపి పండించినచో ఈపన్ను విధింపబడదు ప్రతి ౧ వరుసలపత్తికి ౫ వరుసల ఆహారధాన్యములు వేయవలెను- అట్లుప్రతిభూమికి అనువయినమిశ్రమ పంటలను గూర్చి వ్యవసాయశాఖ నాజ్ఞలిసలహోయిచ్చును

(౧౦) పత్తి వేరుసెనగల అమ్మకముపై ప్రభుత్వమువారు అమ్మకపుపన్ను (సేల్సుటాక్సు) విధించనున్నారు

పై ఏర్పాట్లుకాక పంట హెచ్చించుటకయి ఈక్రింది ఏర్పాట్లుకూడ చేయబడినవి:

అ ౩ లక్షల ఎకరములకు సరిపోవునంత విత్తనములను తక్కావీ ఋణముల పద్ధతిపయి రైతులకు పంచిపెట్టుట

ఆ ౨౦ వేల యకరముల ధాన్యపుచేలకు సరిపోవునంత వేరుసెనగ పిండి తక్కువధరలకు ఇవ్వబడును దీనిపూర్తి రాకపోకలఖర్చులు ప్రభుత్వమువారే భరించుచుందురు

ఇ విత్తనములు వెదజల్లుటకుబదులు ఊడ్చుటకు ౧౦ వేల ఎకరములకు సరిపోయినంత ధనసహాయము చేయవలెను

ఈ నిజాంసాగరు ప్రాంతములో ౧౦ వేల ఎకరములపయి గోధుమలు రబ్బీ జొన్నలు పండించుటకు ఏర్పాట్లు చేయబడుచున్నవి

గోలకొండ పత్రిక

తారణ సం॥ ఆషాఢ శు॥ ౭ గురువారము

మన జాగీర్లు

హైదరాబాదు రాష్ట్రములో నూటికి ౪౩ పాళ్ళు జాగీరు భాగమని ప్రభుత్వము వారే తెలిపినారు. జాగీర్లనిచ్చే పద్ధతి ఒక్క హిందూస్థానంలోనే ఏర్పాటైనది. ఇప్పుడు ప్రపంచంలో ఏయితర స్థలాలలోనూ ఈ పద్ధతి కానరాదు. ఇతర నాగరిక దేశాలలో వ్యక్తుల దేశసేవను, శౌర్యమును, త్యాగమును, జ్ఞాన విశిష్టతను, ప్రభుత్వాలుకానీ, రాజులు కానీ, మెచ్చుకొన్నట్లయితే వారికి నానావిధాల బిరుదాలు, రంగులపట్టీలు, పట్టుత్రాళ్ళు, వెండి బంగారు పతకాలు తుదకు ఇనుప స్వస్తికలు ఇచ్చి గౌరవింతురు. అంతటితో ఆ వ్యక్తుల సంబంధము వదలిపోతుంది. కాని హిందూస్థానములో అట్టివారికి బిరుదములతోపాటు ఇనాములు, మాన్యములు, మన్సబులు, మఖ్తాలు, జాగీరులు, సంస్థానాలు, వంశపారంపరేణ, పుత్రపౌత్రాదుల తరతరాలకుగాను, ప్రసాదించుతూ వచ్చినారు. ఈ నూరేండ్లనుండి ఈ యాచారము తగ్గుచూ వచ్చినది కాని అంతకు పూర్వమే యిచ్చిన జాగీర్ల వైశాల్యము మన రాష్ట్రములో సామాన్యమైనది కాదు.

మన జాగీర్దార్ల ఇంకొక చిత్రమున్నది. వారు ఋ. ఘ. వ. నిజాం ప్రభువుగారి పారంపర్య సేవకులైనను, వారికి హైదరాబాదు ప్రభుత్వానికున్నట్టే తంత్రాంగాలన్నీ అనగా మాల్గుజారీ అధికారాలు, పోలీసు సిబ్బంది యేర్పాట్లు, చిన్నఫౌజు, న్యాయస్థానాధికారాలు, జెయిలు అధికారాలు, ఇంకా చిల్లర రాజ్యాంగ చిహ్నాలు అన్ని ఏర్పడియున్నవి. రాజ్యములో చిన్న రాజ్యాలు నూర్లకొలదిగా ప్రబలినవి.

బ్రిటిషిండియాలో మన సంస్థానాలకంటే జాగీర్లకంటే ఎన్నోరెట్లు పెద్దవిగానున్నట్టి పిఠాపురము, నూజవీడు, బొబ్బిలి, జయపురము వంటి సంస్థానాలకు ఏ అధికారాలున్నూ లేవు. కాని మన చిన్న చిన్న జాగీర్లకు వారి ఆదాయానికి మించిన అపారమైన అధికారాలున్నవి.

ఆవిధంగా ఉన్నందుకు సంతోషింపరాదా? ఎందుకు ప్రజలకింత ఓర్పులేకుండా ఉన్నది, అని జాగీర్దారు వర్గమువారు ప్రశ్నింపవచ్చును. జాగీరుప్రజలనడిగితే వారు దానికి గట్టి జవాబు చెప్పగలరు. జాగీర్లను మా పెద్దలకు పూర్వపు ప్రభువులు మా పెద్దలయొక్కయు వారి సంతతివారమైన మాయొక్కయు అంగరంగ భోగాలకు మాత్రమే ప్రసాదించియుండిరి అని జాగీరు వర్గమువారు కొందరు ముక్తకంఠముతో రెండేండ్ల క్రిందట చెప్పియుండిరి పూర్వపు అసఫజాహీ ప్రభువులు ఆ విధముగా కొందరి వ్యక్తుల సౌఖ్యాలకు భోగాలకు నూటికి ౪౩ పాళ్ళ రాష్ట్ర భూభాగములో నివసించు ప్రజలను అప్పగించి యుండిరని కతిపయ జాగీర్దారులెట్లు సాహసించిరో? ఒకవేళ అదే నిజమగుచో హైదరాబాదు ప్రభుత్వమువారు జాగీర్ల నికరాదాయమును నిర్ణయించి జాగీర్దారులకు మొత్తాలను శాశ్వతవృత్తులుగా ప్రసాదించి జాగీర్లనన్నింటిని ఖాల్సా చేయుట యుక్తమని అంతే జాగీర్దారులు ఆక్షేపింపరుకదా!

ఏజాగీర్దారులెవ్వరైనా తమ తాత్పర్యమును సేవదీసినారో వారికి పరిపాలన విధానము తెలియదన్నమాట! ప్రజల సౌఖ్యానికే రాజు ఏర్పడినాడు. కాని రాజు సౌఖ్యానికై ప్రజలను బ్రహ్మదేవుడు సృష్టించి యుండలేదను ప్రధానసూత్రమును ఎరుగని దొరలు ఏనాడును జాగీర్లను పరిపాలించుకొనజాలరు.

మన జాగీర్లలో న్యాయపరిపాలనము లేదని జాగీరుప్రజాసంఘమువారు పలుమారు తెలిపియుండిరి. మేమున్నూ పలుమారు జాగీర్ల ప్రజలతో వారు సంఘముగా ఏర్పడి మహాసభను జరుపుచుండవలెనని హెచ్చరించియుంటిమి. ప్రతి వర్గమువారున్నూ ఈ కాలములో "యూనియన్" ఏర్పాటుచేసుకొనినందుకు పోవుచున్నారని శ్రీ మ. ఘ. వ. నిజాంప్రభువుగారు ఈ మధ్య పత్రికలలో వ్రాసి జాగీరు వర్గానికి సాహెబ్జాదాల వర్గానికి, ముల్లావర్గానికి హితవుచెప్పుచు నేయున్నారు. ఈ హితవును ప్రతివర్గమువారును ఆంధ్ర మహారాష్ట్ర కర్ణాటకులు, జాగీరు ప్రజలు మున్నగువారందరున్నూ స్వీకరించవలెను. నాలుగేండ్లక్రిందట జాగీరుప్రజల సంస్థ యేర్పడెను నియమాలుకూడా అచ్చువేసిరి. ఎన్నికలు చేసిరి. పాలకవర్గాన్ని నిర్ణయించుకొనిరి. తర్వాతయేమయ్యెనో యెవరికి తెలియకున్నా వారికైనా తెలుసునా? వారొక ప్రథమజాగీరు ప్రజామహాసభను వెంటనే చేసి ముందుకు నడువగలరనియు, ఇప్పటికైనా మించినది లేదనియు తెలుపుచున్నాము!

మనజాగీర్లలో న్యాయపరిపాలనము లేదు. అముక జాగీరులో ప్రజలుసుఖులై ఏ యిబ్బందులును లేక న్యాయపరిపాలనములో ఉన్నారుసుమా అని ఎవ్వరైనా నిరూపించి చూపించితే చూచి,విని, ఆనందింప దలచినాము. మన జాగీర్దారులు పరిపాలనములో యింకను ఇంకా ప్రథమ అసఫజాకాలములోనేయున్నారనవలెను. వారికి పన్నులుసక్రమముగాను అక్రమముగాను వసూలు కావలెను. వాటిని వసూలుచేసి భాగ్యనగరానికంపితే అచ్చట వారి దుర్వ్యయాలకు సరిపోవలెను. ప్రజల ఇబ్బందులను, మొరలను, లబలబలను వినుటకు వారికి "ఫురసతు" లేదు. ఇది సాధారణ పరిపాటియైపోయినది.

ఇంతవరకు జాగీరు ప్రజలున్నూ, వారియందు సానుభూతికల ప్రజాహిత సంస్థలవారున్నూ జాగీరుదొరలపై నవాబులపై మొర పెట్టుకొనుచుండిరి. కాని అంతగా దానివలన ఫలితాలు కలుగలేదు. రాజులు మహారాజులు, రాణీలు మహారాణీలు, నవాబులు, జంగులు,బేగములు, దౌలాలైతే, గొప్పసినిమలు, సమర్థులు, పలుకుబడికలవారు వారిపై మొరపెట్టుకొను బీద ప్రజలవ్వరును "నగారాగది లోని చిలుక పలుకులు" అను ఉర్దూసామెతవలె నుండునని మటుకు తప్పేమియు కానరాదు.

కాని చిలుక పలుకులు కూడా నక్కారాఖానాను దాటి రాజనీతి ప్రవీణులైన మ. ఘ. వ. శ్రీ నిజాం ప్రభువుగారి శ్రుతి గోచరమైనందులకు చాలా ఆనందము కలుగుచున్నది. శ్రీ ప్రభువులంగారిట్లు సెలవిచ్చిరి:

> "ఈ జాగీర్దారు వర్గంవారు తమ విధులను నెరవేర్చుటలేదు. నలుదిక్కుల ఆక్షేపణలుచెలరేగినవి. వాటికి కారణము లేకపోలేదు. వీరి దుష్ట పరిపాలనముపై కనుమూసియుండజాలము. వీరు దుష్టచర్యలుచేసి ఆక్షేపణకు గురియైనారు."

శ్రీవారు సెలవిచ్చిన పూర్తి భావాలను ఇంతకు ముందే ప్రకటించియున్నాము శ్రీవారు ఒకతడవ విమర్శించినదానితో తృప్తిపడలేదు. ౩ అమర్దాదునాటి పై భావాలను శ్రీప్రభువుగారు ౧౦ అమర్దాదునాడు మరల వివరించి వ్రాసిరి. చిన్నచిన్న జాగీర్దారులు తమ జాగీర్లను నిర్వహించుకొనజాలరనియు అందుచేత వారికి శాశ్వతమగు ప్రతిఫలమిచ్చి జాగీరులను ప్రభుత్వమువారు గ్రహించుట మేలుగానుండునని అభిప్రాయమిచ్చిరి.

జాగీర్దారులు విశాల ప్రపంచముపై ఒకసారి దృష్టిని సారింతురుగాక ఇంగ్లీషులార్డుజాతివారు సుహృదత్వమునిపించుకొనినారు. ఆవర్గమే ఆంగ్ల సామ్రాజ్యాన్ని పాలించుచున్నది. కాని ఆలార్డులకు జాగీర్లులేవు ఇనాములులేవు మాన్యాలులేవు సంస్థానాలులేవు వారు స్వయముగా వ్యాపారాలుచేసి యంత్రాగారములుస్థాపించి ధనికులైనారు. అమెరికా దేశములోని రాక్ ఫెల్లర్, కార్నీజీ, ఫోర్డు, వంటి కోటీశ్వరులను గూర్చి కాస్త తెలుసుకొనవచ్చును వీరొక్కరొక్కరు కోట్లకొలది ధనమును లను దేశసౌభాగ్యానికి దానము చేసిరి. ఫోర్డుకు ఒక దినానికెన్నో లక్షల ఆదాయం వచ్చునట! వారి ముందు మన జాగీర్దారు లేపాటివారు. వారు అన్యాయము చేయలేదు. ప్రజలను పీడించలేదు. దౌర్జన్యాలు చేయలేదు. "దుష్టచర్యలను" (జబూరా ఆమాల్) చేయలేదు. వారికే పోలీసు న్యాయస్థాన మాల్గుజారీ అధికారాలు లేవు. వారి అంగరంగ భోగాలకై ప్రజలు ఏర్పడియుండలేదు. అట్టివారు ఏదేశమెక్కడ! మన జాగీర్దారులుండు దేశమెక్కడ!! జాగీర్దారులను శ్రీప్రభువుగారు కరుణించినారు. ఐదుసంవత్సరాల గడువు వారికి ఆత్మసంస్కరణమునకై ఇచ్చినారు. వారీ గడువును ఎట్లు వినియోగించుకొని వారి ప్రజలు మెచ్చుకొనునట్లుగా ఏమేమి దుష్టచర్యలుకానట్టి శిష్టచర్యలను చేయుదురో పరికించుచుందుము.!

నిజాంరాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు ప్రవేశ పరీక్ష—కాలసూచిక

౧౫—౭—౧౯౪౪ మంగళవారము
౧. ఉదయము ౧౧గం. నుండి౧గం వరకు
తెలుగు
(భారతీసుధ ఆంధ్రవ్యాకరణ సర్వస్వము.
౨. సాయంకాలము ౩౩—౩౦గం నుండి ౫—౩౦వరకు
చరిత్ర—మొదటిపత్రము
(హిందూ దేశచరిత్ర మూడుభాగములు)
౧౬—౭—౧౯౪౪ బుధవారము
౩ ఉదయము ౧౧గం నుండి౧గం వరకు
లోకజ్ఞానము
(మనఇండియా,భారతీయ నాగరికతా విస్తరణము)
౪ సాయంకాలము ౩ ౩౦నుండి (౫—౩౦వరకు)
చరిత్ర రెండవపత్రము
(నిజాంరాష్ట్ర పరిపాలనము సాధమిక స్వరూపము.)
అభ్యర్థులు పైకాలసూచిక ను గమనించ కోరుచున్నాము | వైపుస్తకము మూడు "మూడవ ప్రశ్నలు కొద్దిగా జాగ్రత్తలో ఈ సంగతి ప్రకటించుచు వేచియుండగలను.
బి. ఎన్. వేంకటశేషయ్య, కార్యదర్శి

"...టికెట్టు పెట్టి ప్రదర్శించంతా మనుకొనారు"

ముస్సోలినీ ఆత్మకథ

ఇటలీ ఉత్తరభాగంలో గార్డానరస్సు పక్కన ఒకవిశాల సుందర భవనము నాజీలపహరా, ముస్సోలినీ జనరల్ యానీ ఫారంలో దర్పంగా తనపూర్వానుయాయులతో ముఖ్యంగా రోడాచ్ఛొ గ్రాజియానీతో రాచకార్యాలు మువ్వటిస్తూ యుంటారు అతనికి కడుపులో పుండ్లు ఏర్పడ్డందువల్ల కఠినపథ్యం జరుపుతూ యున్నాడు. ఆయన ఆహారాన్ని బహుజాగ్రత్తగా ఒక జర్మను యిద్దరు ఇటలీయ డాక్టర్లు పరీక్షిస్తారు,

ఈమధ్య పాల్ జెంటీఆకే ఆయన ముస్సోలినీతో కలిసి మాట్లాడాడు "హ్యాంబర్గర్ ఫ్రెమ్దెన్ బ్లాట్" అనే నాజీ వార్తాపత్రిక యీ భేటీంగురించి ప్రకటించింది.

ముస్సోలినీ యిట్లన్నాడు: —

"గతవేసవిలో ఇటలీలో జరిగిన విషయాలన్నీ పూర్తిగా పుల్లనుండి ఫిరంగిగుండుదాకా అన్నీ ముందుగానే ఏర్పాటు చేయబడినవి, ప్రతివాడికీ అతను సమయానికి ఏమిచేయ్యాలో బాగా తెలుసు, ఈ పన్నుగడ ప్రారంభంనుంచి, యుద్ధవిరామందాకా ఆటుతర్వాత జర్మనీపై యుద్ధప్రకటన మొదలైనవి గడియారము తిరిగినట్లు క్రమంగా జరిగిపోవలసిందే, నన్ను ప్రపంచంలో ఏదవనీ ఇంగ్లండుకు వప్పగించే ప్రయత్నం యిదంతా.

"జూలై ౨౫వ తేదీన ఫాసిస్టుగ్రాండ్ కౌన్సిల్ జరిగింది. అమరునాడు సాయంత్రం విక్టర్ రాజుగారితో కలిసి బయటికివచ్చి రాజభవనపు మెట్లు దిగుతుండంగా నన్ను అరెస్టుచేశారు. మెట్లు దిగి గేటుదగ్గర, నామోటారుకుబదులు ఖైదీగను తీసుకొని వెళ్లేమోటారును చూసేటప్పటికి నాకాశ్చర్యంవేసింది.

ఒక పోలీసు ఉద్యోగి నన్ను ఎక్కమని ఆజ్ఞాపించాడు ఇదంతా ఒక తంత్రమని నాకుతెలుసు. అయినప్పటికీ పరిస్థితి బట్టీ లొంగి తిప్పింది, కారు, వచ్చి ఒక బంగిళానాకు తీసుకొని వెళ్ళారు. ప్రజల ఆగ్రహానికి గురికాకుండా రక్షించటానికి యిట్లా తీసుకొని వచ్చామని వారు నాతో చెప్పారు.

తెల్లవారితే ౨౬ జూలై అంటే నాపుట్టిన రోజు ఒక టెలిగ్రాము మార్షల్ బడోగ్లియో నుండి నాకు ఒక జాబు తెచ్చియిచ్చారు,

దాంట్లో ఆయన యీ చేసేదంతా ఒకభయంకరమైన కుట్రనుండి నన్ను రక్షించటానికేనని తెలియజేశాడు.

నేను వెంటనే మార్షల్ బడోగ్లియో నన్ను రక్షించటానికై తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞత. నాకు రాజాజ్ఞతో కామినేట్ భవనమే నాకు శరణ్యమని చెప్పుకున్నాను, మార్షల్ బడోగ్లియోగారి కోర్తె ప్రకారం జరుపుకొనాలని ఆ వాజగారి దగ్గరయున్న జనరల్ ఫెర్రోన్ చెప్పి వేశారు,

ఈ ఉత్తరం చెయిగుమాడ వేశేనుదాన్ని గ్రహించటానికి నాకి ధైర్యములేకపోయింది, జూలై తేదినాటిరాత్రి ప్రొద్దుపోయిన తరువాత త్వరగా ప్రయాణమునకున్నని ఒకలబాటయింది. అర్ధరాత్రిప్పుడు గేటా రేవుకు చేరాము. అక్కడినుండి ఒకచిన్న స్టీమరులో పొంజా దీవికి తీసుకొనివెళ్ళారు నన్ను,

మళ్లీ ఒకనాటిరా త్రిప్రయాణానికి సిద్ధముగా ఉండమని గొప్పఆపదలో ఉన్నానని వెంటనే వెళ్లిపోవాలని నన్నారు రాత్రియాడుకంటలేచి హ్యాంకర్ అనే ఒక ఫ్రెంచి టార్పెడో యిద మీద ఎక్కి తెస్తుకొంచ ఎక్కడికితీసుకవెళ్లుతున్నారని అడిగితే చెప్పలేకపోయారు సార్డీనియా ఈశాన్యప్రాంతంలో ఉన్నయీద్వీపానికి మధ్యాహ్నానికి చేరుకున్నాము. అక్కడవిలర్ ఆనే ఒక ఆంగ్లేయుని యింటికి తీసుకెళ్లారు

ఒకనాడు ఒకజర్మను విమానము చాలాక్రిందిగా వెళ్లింది పైలెటుముఖముగూడా కనిపించింది అప్పటినుండి యిదివరకున్నా... విమానములో నన్ను రోమ్కు దగ్గర ఉత్తరంగా యున్న ..... ఎక్కడ తీసుకొనివెళ్ళారు అక్కడనుండి ఒక హోటలులోగా వాసోకు చేర్చారు

"ఈ కొంతకాలవ్యవధిలో, బడాగ్లియో, చర్చిల్, రూజ్వెల్టులమధ్య యుద్ధవిరామపు షరతులన్నీ రహస్యంగా జరుగుతు నేవున్నవి, నన్ను వాషింగ్టనుకు పంపి అక్కడ యుద్ధనేరస్థునిగా విచారించి ఒక గొప్ప న్యాయస్థానాన్ని ఏర్పాటుచేసి, దానిలో నాకేసు విచారించాలనీ— అంతేకాకుండా ప్రజల టిక్కెట్టుపెట్టి నన్ను ప్రజలకు ప్రదర్శించాలని కూడా ఆలోచన చేసినట్లు యిప్పుడు నాకు తెలుస్తున్నది.

"గ్రాన్ సాసోలో నాబాధ కావలసినంత ఎక్కువైంది, రోములో జర్మనులున్నారని హాస్యంగా నాకు తెలిసినందువల్ల, హిట్లర్ నన్ను కాపాడునని నాకు నమ్మకం కలిగింది,

"సెప్టెంబరు ౧౨ మధ్యాహ్నం రెండుగంటలకు నాగదిలో కిటికీదగ్గర నిలుచున్నాను మేఘాలలోనుంచి జర్మను విమానాలు వస్తున్నట్లు కనబడ్డాయి— నేనుండిన్న యింటి పహరావాండ్లు కలవరపడుతున్నారు— కాలారాంటే ఇబ్బర్దార్! అనివాండ్లను బెదరించారు ఇంతలోనే జర్మనీ గొడుగుదళాలవారు ప్రత్యక్షమైనారు.

"కన్నరియానికి అనతికాలంలో ఆ హోటల్ చుట్టూ మిషీనుగన్నులతో జర్మనుసైన్యాలు చుట్టుముట్టినై కాపలాయున్న ఆటాలియ సైనికులు గాబరాపడి కిక్కురుమనకుండా అయినారు

"సెప్టెంబరువరకు పైకి ఎగిరిపోయే "ఫీసెలర్ స్టార్క్" విమానము నాకోసము తయారుగా యున్నది— తపించుకొనిపోయేందుకు సరిపోయేటట్లు అనుకూలంగా ఉంటుందేకాకుండా దూరముగుండా ఎక్కువ తగలకుండా ఆయీవిమానము ఉపయోగించారు దాని పుతగారా! వెంటనే బయలుదేరి యంత్రమే మొదలంపెట్టి ... కొన్ని సెకండ్లు తరువాత పూర్తిగానే నడిచింది ఫ్రాంకసీనా అక్కడనుండి రోంకు వెళ్లిపోయాము రెండుగంటల్లో— అక్కడినుండి ... విమానము వియన్నాకు తీసుకొనివెళ్లి ... రాత్రి ౧౧ గంటలకు అక్కడికి చేరాం— మరునాడు మ్యూనిచ్ చేరుకున్నాం—

మనవి

ఆంధ్ర దేశమునందలి కవీశ్వరులలో ఒక్కొక్కరినుండి ఒక్కొక్కపద్యము చొప్పున సేకరించి "శ్రీ శైల మల్లేశ్వరా" యను మకుటముతో ఒక శతకమును అచ్చువేయించి ఉచితముగ పంచిపెట్ట దలచినాము. కావున సాయంత్రం దయుంచి కవీశ్వరులు—గరుకు తాగాలక పద్యము చొప్పన పైమకుటముతో వ్రాసియును, తమమిత్రులచేత వ్రాయించియును మాకు పంపగోరు చున్నాము. ఈ సత్కార్యమునందు మాకోపాటు వీరికందరకును బాధ్యతగలదనియు నమ్ముచున్నాము, ప్రత్యేకరాగ ఉత్తరముల వ్రాయుట సాధ్యము గాని విషయమగుటచేతను అనేకులవ నివాసములు తెలియకపోవటముచేతను ఇట్లు పత్రికయందు ప్రకటించుచున్నాము. కవీశ్వరులు పద్యములతో పాటు తమపూర్తి చిరునామాలు వ్రాయగోరెదము.

ఇట్లు
కొండూరు వీరయ్య, వరంగల్

రైతులపైకము కో పర్కాసు యుదుపు

ఆలంపూర్ జాగీరు

పల్లెలలో ధాన్యము పండక పోయినా అధికారులు కొలచి పెట్టమని తగాదా చేయుచున్నారు. రైతులు తామే తీసుకొని పోయినధాన్యాలకు పైకము ఇంతవరకు ఇవ్వలేదు, నీడికి గోనె ఏలోపరకాను రావడం వారికి ౧౦౦౦ రూపాయలు చెసి ఇవ్వడం కోసరం గిజలకు ఇచ్చి రూపాయలలో పట్టు కొనమ జరిగింది తుట్టిలో తుట్టి మరలా భోగంపట్టి అన్యాయంగా పరిణమించినది.

రెండో మణువుల వసూలు చెయ్యాలనే మామం వచ్చేటప్పటికి రైతులు వాడవెళ్లిపోయినారు ఇద్దరు పెద్దమనుష్యులు రైతుల క్షేమంగోరి మాల్గుజారి వరకుపోయి ఫిర్యాదుచేసినప్పినారు. పెద్ద ఉద్యోగులందరికీ మహాజర్లు ఇచ్చినారు. అమినాబాదే వరియాపునాని మహసూలుసాహెబు దిగినారు, మహాజరులో వ్రాసినవారిని పిలిపించినారు. వారు బెదరిపోయినారు.

ధాన్యమును తూము చేయుటకు ... కమిటీ మెంబర్లను గోదాములవరకు ఎన్నోచిక్కులున్నాయి. ఒక పద్ధతి ఏర్పరచి సర్కారువారు ఇంత ధాన్యము కొలచి ఇవ్వాలని నిర్ణయిస్తే ప్రజలకు ఇబ్బంది లేకపోయేది.

భూమి యున్న రైతు కార్డు లేవట. జాగీరు ఉన్నవాడ్లను ఒకవేళ్ళతోన్నంకా ... ఆ వాటి రమ్మనా విషయమైనా వారికి అవసరమెందుకు?

ఖమ్మం మెట్టువార్తలు

(స్వ. వి.)

ఆంధ్రమహాసభ వారి నల్గొండ జిల్లా నూతన కమిటీ, ఖమ్మం కమిటీ, కార్యాలయాల కొరకు సమిష్టి పద్ధతి గా ఒక పెద్ద భవనము నిర్మించాలని ఆంధ్రమహాసభీయులు తెలియుచున్నది.

హరిజన సేవక సంఘము

వారు పేదవిద్యార్థుల ఆంతరంగము శుద్ధిగా చేయుటకు సంకల్పించినట్లు తెలిసినది.

విజ్ఞాన నికేతన నివేదిక

ఇది ఖమ్మం మెట్టులోని గ్రంథాలయపు కార్యనివేదిక. అనుబంధములో గ్రంథాలయ కార్యకర్తలు ... వారు పేర్లిచ్చినారు. ఈ గ్రంథాలయానికి శ్రీ ఆకుతోట లింగగుప్త గారు అధ్యక్షులు, శ్రీ కోదాటి నారాయణరావు, సోమరాజు విశ్వనాథం గారలు కార్యదర్శులు. వీరి ఆధ్వర్యములో గ్రంథాలయ చక్కగా సాగుచున్నది. నిరంతరం నరసింహారావు గారు ... పూర్ణానందంగారి సహాయము ... సభ్యులున్నారు.

వర్తకుల ధర్మాదాయమును కేవలం విద్యకే వినియోగించుటను కోరుకొనవలెను. అన్నదానం అప్పటికే కడుపుకు తృప్తినిచ్చును. విద్యాదానం శాశ్వత తృప్తిని కలిగించును. ఈ గ్రంథాలయమును స్థానికులు అభిమానించవలెను. క్రమముగా జనులలో అట్టి ఆచారాలు రావలెను.

కిర్సనాయిలు కరువు

హుజూరు నగరు

ఈమాసము ప్రారంభం నుండి కిర్సనాయిలు కొంతమందికి పర్మిట్ల ద్వారా కంట్రోలు ధరలకు ఇచ్చుచుండెను. మరియు కొన్ని చిల్లర జనానికి మనిషికి ఒక అణా చొప్పున యిచ్చుటకు ప్రభుత్వము ఆజ్ఞ జారీ చేసియున్నందున సక్రమముగ కొంతకాలము గడుపుచుండిరి. ప్రస్తుతము ఈ ప్రభుత్వాధికారులు ... చిల్లర అమ్మకమును కట్టిపెట్టినారు. అందువలన ప్రజలకు చాలా కష్టములు కలుగుచున్నవి.

భువనగిరి రెడ్డివసతిగృహానికి విరాళాలు

శ్రీయుత సోలిపురము నారాయణరెడ్డి మాందాపురము గారి కుమారుని వివాహములో మరి శ్రీయుత బోర్ర రాంరెడ్డి ... గారి కుమారుని వివాహములో మరి శ్రీయుత ... నారాయణరెడ్డి అప్పరెడ్డిపల్లిగారి కుమారుని వివాహములో మరి శ్రీయుత ... రెడ్డి ... గారి కుమారుని వివాహములో మొత్తము రూ॥ ... విరాళములు వాగ్దానమయ్యెను. అందులో రూ॥ ... నగదునాకు ముట్టినది. శ్రీయుతులు రెడ్డిప్రముఖులు రెడ్డివసతిగృహమును అభిమానించి విరాళాలు దయచేసినందులకు కృతజ్ఞతాభివందనములు తెలుపుచున్నాను.

ఇట్లు
ఒల్లూరు, వెంకటరెడ్డి.

మానుకోటలో ... గుప్తగారి గృహమందు గతవారం గాయక సార్వభౌమ ... రామకృష్ణయ్యపంతులుగారి ప్రియశిష్యులు ... గీతవిద్యాకోవిదులు ... రావు గారి గాత్రం శ్రీమాన్ ... ఆచార్యులు గారు ఫిడేలున్ను ... వారి ఆధ్వర్యమున జరుగబడిన గానసభ జరిగెను.

—o—

శ్రీగణపతీస్ జ్వరహారి

చలిజ్వరము, ఎండజ్వరము, ... పట్టించుపురుగుల ... ఔషధరాజము. ... సీసా 1-కి రు. 1/- ... ఏజంట్లు ...

డాక్టరు పుల్లా పాపయ్య,
శ్రీగణపతి ఔషధాలయము,
... గుంటూరుజిల్లా ...

నల్గొండ

(స్వ. వి.)

భువనగిరిలో జరుగనున్న పదకొండవ ఆంధ్ర మహాసభ ... ఆంధ్రమహాసభాధ్యక్షులు ... తెలియుచున్నది. ... నారాయణరెడ్డి గారు ... జాతీయపతాకము ... నల్గొండపత్రిక ... మహాసభ ... ఆట్టి విధానమునకు ... సభను ... ప్రజాభిప్రాయము ... తీర్మానములు ... ఇదే ప్రజాభిప్రాయము ... హైదరాబాదునుండి బాధ్యతగలవారే ఆడుకొంటున్నారు.

స్త్రీ సమస్యలు

—శ్రీమతి కే. సుశీలా దేవిగారు.

[illegible]

కొమఱ్ఱాజు లక్ష్మణరావుగారి అధ్యక్షతను మాసభ లో సుందేశ్వర యాజ్ఞవల్క్య ... చర్చలు జరిపారు ... సంవత్సరముల ... [illegible]

ఓక్క వివయము స్త్రీలు ప్రసవసమయమందు పడేకష్టము ... భారతదేశములో ... స్త్రీలకు ... (ungunlibicd) ... స్త్రీలందఱు ... ప్రసవము ... సౌకర్యములు, పిల్లలపెంపక విధానము ... తెల్పుటకు ... ఈ విధానము ... స్త్రీల సమస్యలను పరిష్కరించిరి

హైకిస్కూలులలో అఖిల భారతమహిళాసంఘమువారు ... సఫలము ... సంఘమువారి ... పనిచేయుటకు మనమంద ... నొసగవలయునని నామనవి.

సంతాన కామేశ్వరి

ఇదియొక మహాత్ముని చేత ఉపదేశింప బడిన మహాసిద్ధ మంత్రము. సంతానము అసలు పుట్టని వారు, పిల్లలు పుట్టిపోవు చుండెడివారు, ఎల్లప్పుడు దీర్ఘ వాంధులచే బాధపడేవారు ఈమహామంత్ర ... ప్రయోగించిన ... యంత్ర మంత్ర, ... సంతానము ... వివర ములు ...

ఇట్లు

కామేశ్వరీ మహోపాసక శాస్త్రి

... మంగళపేట హైదరాబాదు

మీ బియ్యమును ఇప్పుడు అమ్మడు

రైతులాభమునకై శ్రీ నిజాం సర్కారు వారు బియ్యము ధరను హెచ్చించిరి.

సర్కారువారు కొనే ధాన్యమునకు రైతు అబీ పంటకాలములో కంటె ఇప్పుడు పల్లాకు రు. ౪ లు ఎక్కువగా పొందగలడు

రాజ్యములో బియ్యము ధర పల్లా ఒకటింటికి అరణాల వరకు హెచ్చింపబడినది.

రాబోయే కారులో ఎక్కువ ధాన్యమును పండించే ఏర్పాట్లు సర్కారువారు చేయుచున్నారు.

అప్పటికి ధరలు తగ్గిపోయినచో మీకు నష్టము కలుగవచ్చును.

మీరు దాచియుంచిన నిలువలు పట్టుబడినచో మీకు జుర్మానా లేక ఖైదు శిక్ష విధింపబడును.

అందుకోసం మీ బియ్యమును ఇప్పుడు అమ్ముకోవడం ఉత్తమం.

మహిళాసభ మహోపన్యాసము

సమానస్థాన నిర్ణాయకలేను

౧౧ వ ఆంధ్రమహిళా మహాసభ

శ్రీ గురుగుంట రాణీగారి అధ్యక్షోపన్యాసం

హైదరాబాదు నగరములో [illegible] తేదినాడు సాయంకాలము శ్రీ రాజా బహద్దూర్ బంగ్లాలో గురుగుంట సంస్థాన రాణీగారగు శ్రీ రాణీ లలితాదేవి గారి అధ్యక్షతన ౧౧వ ఆంధ్ర మహిళా మహాసభ జరిగెను. అది కేవలం స్త్రీల సభ. రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారు మరియుద్దరు పురుషులు మాత్రము సభకు వచ్చిరి. గోషాను అభిమానించిన వనితా మహిళలకు, ప్రత్యేకాదేర్పాటు చేసి[illegible] ఆహ్వానసంఘాధ్యక్షురాలు శ్రీమతి రంగమ్మ ఓబుల్‌రెడ్డిగారు ప్రతినిధులకు స్వాగతమిచ్చుచు అధ్యక్షురాలగు శ్రీమతి రాణీ లలితాదేవిగారి గుణగణములను వారి యౌదార్య పాండిత్య విశేషములను ప్రశంసించుచు శ్రీవారిని అధ్యక్షపీఠ మలంకరించి సభను నడిపించవలసిందని కోరిరి. తర్వాత శ్రీరాణీ లలితాదేవిగారిట్లు యుపన్యసించిరి:-

హైందవ నారీత్వము

స్త్రీ మాతృదేవత, శాంతమూర్తి, సర్వసమర్థురాలు. భారత స్త్రీల ధైర్యసాహసము, ఔదార్య గుణము తెలిసికొనుటకు చరిత్రయందు రుద్రమదేవి ఝాన్సీరాణి, చాందబీబి, మల్లమాంబ, మాంచాల, [illegible] నీదేవి మొదలగు కీర్తిపాత్రులగు వీరనారీమణులు ఎందరో కానవచ్చుచున్నారు. నేడు గూడా మన గద్వాల మహారాణి, శ్రీ శ్రీ ఆదిలక్ష్మీదేవమ్మగారి వంటి మహారాణులు ఎందరో మన రాష్ట్రము నందు అంకితప్రజ్ఞతో సామర్థ్యముతో, ప్రజారంజకముగా రాజ్యమును పాలించుచున్నారు, ప్రజా సంస్థలను, పండితులను పోషించుచు స్త్రీ విద్యాభిమానులై, ప్రాచీనరాణుల ఖ్యాతిని నిలుపుచు భారత స్త్రీలకొక్క సామర్థ్యాన్ని ప్రపంచానికి వెల్లడి చేయుచున్నారు.

నేటి స్త్రీ [illegible] విద్యా, శీలము, సాంఘికము మొదలగు [illegible] పాశ్చాత్యనాగరికతలో పడిపోవుచున్నది. మనము తిరిగి మన సంస్కారాన్ని నిలబెట్టి భారతస్త్రీ ప్రతిభను వెల్లడి చేయవలసి యున్నది.

ఆహార సమస్య

భాగ్యనగరమగు మన హైదరాబాదు నగరము, రాష్ట్రమునందలి ఆహారసమస్య తీవ్రముగ ఎన్నగా పరిణమించినది. నేడు [illegible] ఎన్నడు మాను అసంతృప్తి, పరిశ్రమాలు [illegible] మనుష్య సర్వ [illegible]

తుండగా అగుచున్న ఈ రాష్ట్రమున ప్రజలు దినదినము [illegible] నేను భాగ్యనగరములో కృషి చేయవలసిన భిన్న పరిస్థితులు కలిగినవి. ఈ కష్టకాలములో ప్రజల [illegible] కోరుచున్నారు. ప్రభుత్వము వారితో సహకారము చేసి, అధిక లాభమును కాంచి, ఎక్కువ ధాన్యమును నిలువచేసి యుంచుకొనక, మంచి కాలము వచ్చువరకు ఓర్పుతో వేచి యుండవలెను. ప్రభుత్వము వారును తమ రేషనింగు [illegible] [illegible] నుండి వరకును సక్రమముగా [illegible] నుంచి ఏర్పాటు చేయవలెను గాక

విద్యా సమస్య

మన రాష్ట్రములో మాతృభాషలో ఉన్నత విద్య [illegible] నని చాల దినములనుండి యు, ఆందోళన జరుగుచున్నది. పరభాషలలో నేర్పబడు విద్యను గ్రహించుటకై విశేషశక్తి వ్యయమగుచున్నది. కనుక మన రాష్ట్రములోని తెలుగు మహారాష్ట్రము, కర్ణాటకము, హిందీభాషలలో ఉన్నత విద్యను బోధించవలెను. ప్రపంచములోని అనేక [illegible] ఇచ్చిన [illegible] మన ప్రభుత్వము, ప్రపంచమునకు [illegible] దేశభాషలలో నొకటి యగు ఉర్దూనందు బోధించునట్లు విశ్వవిద్యాలయమును నిర్మించిన మన ప్రభుత్వమువారు అధిక [illegible] ఇతర దేశభాషలకు కూడా తగు ప్రాముఖ్యతనిచ్చి ఆదరము తమ ప్రజా సంస్కృతి కాపాడుచున్నవారు అట్లే శ్రీ వారు తెలుగు, మరాఠి, కన్నడ భాషల ఉర్దూతో సమానము చేయవలెనని ఉన్నది.

మన నగరములో ఎక్కువ వ్యాయామ [illegible] నడుపుచున్న స్త్రీ కళాశాలలో అధిక విద్యార్థినులు లేకపోవుటకు వారి మాతృభాషలలో విద్య బోధింపబడకపోవుటయే కారణము. ప్రభుత్వము వారు తెలంగాణాజిల్లాలలో పాఠశాలలన్నియు [illegible] ఆంధ్రప్రజల మాతృభాషయొక్క అంగీకారమును విద్యనేర్పుట్లు చేయవలెను.

నగరములో ఆంధ్రభాషలో ప్రజల సహకారముచే నడుపబడుచున్న బాలికోన్నత పాఠశాల, ఆంధ్రవిద్యాలయము ఆదర్శప్రాయములుగా [illegible] మరికొన్ని పాఠశాలలను స్థాపించుటకు ప్రజలను హెచ్చరించుచున్నాను.

వయోజనవిద్య

నగరములోని మహిళాసంఘము వారు వయోజన విద్యపైన తమ దృష్టిని నిల్పినందులకు సంతోషముగా నున్నది. నా విన్నపమేమనగా అన్ని మహిళా సంఘముల వారు ఇట్టి వయోజనవిద్యా కేంద్రము అనుష్ఠించి వారికి పత్రికల ద్వారా ప్రపంచ జ్ఞానమును కలిగించుట అవసరము. గతసంవత్సరము స్త్రీల మాసపత్రిక నడుపుటకు మనము సలిపిన కృషి ఫలించి కొద్దిరోజులలోనే ఆ పత్రికారత్నమును చూచుభాగ్యము కలుగుటకు భగవంతుని ప్రార్థించుచున్నాను.

సారస్వత పరిషత్తు

మన రాష్ట్రములో ఇన్నాళ్ళకు ఆంధ్రసారస్వత పరిషత్తు ఏర్పడి, వివిధ కార్యక్రమములను నడుపుచున్నందుకు సంతోషము. వీరు పరీక్షలు నెలకొల్పి గ్రంథములను ప్రచురించి ప్రాచీనసారస్వతమును సేకరించి మిక్కిలి మంచిపని చేయుచున్నారు. మనస్త్రీలందరును విధిగా ఈ పరిషత్తు నందువారి సారస్వత పరీక్షలకు పోవలెనని హెచ్చరించుచున్నాను,

మహిళాసభ కార్యాలయముండుటకును ఇతర ఆంధ్రమహిళా సంస్థలకు ఒక స్వంతభవనముండుట ముఖ్యావసరము, ఇట్టు లేనినాడు మనము ఇబ్బందుల పడుట నిజము. నగరముపైన ఆంధ్రయువతీమండలికై గృహనిర్మాణ ప్రయత్నము త్వరలో కార్యరూపము దాల్చి ఆంధ్రసంఘముల కోరకతీర్చునని విశ్వసించుచున్నాను.

పౌరసత్వాధి కారములు

పౌరసత్వాధికారములకొరకు గూడా మన రాష్ట్రమున కొంతకాలమునుండి ఆందోళన జరుగుచున్నది. హైదరాబాదు స్త్రీలసభయందు రాణి మారి శ్రీ నీలోఫరు బేగం వారు తమరాష్ట్రములోని స్త్రీలకందరికిని వేరుగా సర్వాధికారము లొసగ కలదనుటను, స్త్రీలకు పరిపాలక సంఘములు మొదలగు ప్రజాసంఘములయందును ప్రభుత్వ సంఘములయందుగూడా ఎన్నికలు, నామినేషనులు ఈ వయసునను (ప్రతిపాదించగా) అసభవారు ఆమోదించియున్నారు. ఆంధ్ర మహిళా సభ యందుకూడా గడచిన రెండుమూడు సమావేశముల నుండి ఈ హక్కులు కోరుచున్నారు.

సాంఘిక సమస్యలు

స్త్రీల సాంఘికసమస్యలు నేడు కొంతవరకు పరిష్కారమైనవని తలంపవచ్చును. వారిలోని పిరికితనము మూఢవిశ్వాసములు, పరదా మొదలగునవి కొంతవరకుతొలగి ఆసేతుహిమాచల పర్యంతము వారిలో స్వాతంత్ర్యవాంఛ బయలుదేరినది.

ఈవిషయములో శాసనసభ్యులను ప్రభుత్వమువారిని మనము ఒత్తిడి చేయవలసి యున్నది

(౧)హిందూస్త్రీలకు వారసత్వ అధికారమునీయవలయును. ఎన్నిమాటలు చెప్పినను స్త్రీలు తమ అన్నదమ్ములతోపాటె కొంతవరకైనను ఆస్తిని సంపాదింపనిచో మానవలోకములోన తమసమానత్వమును సార్థకపరచుకొనలేరు. కనుక ఈ శాసనము కొరకు ఎక్కువ పట్టుదలతో మనస్త్రీలు పని చేయవలయునని కోరుచున్నాను. (౨) బాల్యవివాహ నిరోధకశాసనము (౩) బహుభార్యా నిషేధశాసనము (౪) కులాంతర వివాహశాసనము (౫) స్త్రీపునర్వివాహ శాసనము మనకు వెంటనే కావలసి యున్నవి. మన శాసనసభ్యులను ప్రభుత్వమువారును మన రాష్ట్రము నాగరికతయందు వెనుకబడి యుండలేదని లోకమునకు తెలియజేయవలయును. ఆయన విషయమై ఈ శాసనములను చేయవలయునని విన్నవించుచున్నాను.

గోలకొండపత్రిక

Golconda Patrika

Published on every Monday and Thursday. Hyderabad Dn.

Vol. 19 — No. 14

22—6—1944

The only Popular Paper that reaches [illegible] in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

గాంధి - వేవెల్ ప్రభువుల ఉత్తర ప్రత్యుత్తరాలు

యీ ఉత్తర ప్రత్యుత్తరాలను గాంధిగారు పత్రికలలో ప్రకటించకుండా లోపాయికారిగా కొన్ని ప్రతులను తయారు చేయించి ముఖ్యమైన వారికి తెలియడం కోసం పంచిపెట్టి యుండిరి. కానీ అసోషియేటెడు ప్రెస్సుద్వారా పత్రికలలోనికి వచ్చినవి గనుక ఇవి ప్రభుత్వమువారి అంగీకారముతోనే వచ్చినట్లు భావించాలె. అయినప్పటికియిది పూర్తిగా లేక ముఖ్యమైన కొన్ని భాగములు మాత్రమే ప్రకటనార్థము యివ్వబడినవి.

మహాత్మా గాంధిగారికిని హిజ్ ఎక్సలెన్సీ లార్డు వెవెల్ వైస్రాయిగారికి మధ్యజరిగిన ఉత్తర ప్రత్యుత్తరములందలి ముఖ్యభాగములిక్రింద పొందుపరచబడుచున్నవి:—

నిర్బంధ స్థానమునుండి
ఫిబ్రవరి ౧౭, ౧౯౪౪

ప్రియమిత్రమా,

తమతో కలియు భాగ్యము నాకు కలుగకపోయినను, మిమ్ములను భావించుచు 'ప్రియమిత్రమా' యని సంబోధించుచున్నాను. బ్రిటిష్‌ప్రభుత్వ ప్రతినిధులవన్ను బ్రిటిష్‌వారికి, అందరికంటె గొప్పవారైనప్పటికిని, ఒకగొప్ప విరోధిగా భావించుచున్నారు. బ్రిటిష్‌వారితో నాకు సర్వమానవ సేవకుడనైనందువల్ల, నాసహృదయతా సూచకముగా మిమ్ములను నామిత్రునిగా సంబోధించుచున్నాను.

హెచ్చరిక

ఇంకా కొందరితోపాటు, నాకుకూడా, ప్రప్రథమంగా నన్ను [illegible] నిర్బంధించినారో తెలుపుడు, దానికేమైనా సంజాయిషి చెప్పవలసియుంటే చెప్పుకోవచ్చునని హెచ్చరికనిస్తూ నాకొక హెచ్చరికవచ్చినది, నేనువెంటనే జవాబును పంపియుంటిని. తరువాత [illegible] ప్రభుత్వమువారి నుండి ఏమీ ప్రత్యుత్తరము రాలేదు [illegible] జ్ఞాపకార్థము మరొక జాబువ్రాసియుంటిని.

పూర్వప్రవైస్రాయిగారితో ఉత్తరప్రత్యుత్తరములలో వివిచెప్పియుంటినో దానినే [illegible] చెప్పుచున్నాను. కాంగ్రెసు సేనా మాపై ఆరోపింపబడిన నిందల విషయములో నిర్దోషులము. ప్రభుత్వమువారికేమి ప్రభుత్వమునకు వ్యతిరేకముగా కాంగ్రెసువారి కేసును నిష్పక్షపాతముగా ఒక ప్రత్యేక న్యాయస్థానము ద్వారా విచారించిన నేతప్పు సత్యము తెలియబడును;

యీమధ్య శాసనసభలో నాయకుల విషయమై తీర్మానములను ప్రతిపాదించుటకు ప్రభుత్వ పక్షమున చేయబడిన [illegible] నిర్బంధ ఆజ్ఞలున్నూ నిర్బంధములతో చెరలాటము వంటివి.

జపానీయుల ఓటమి, మిత్రమండలి వారికి విజయము యందలి అంతరము నేను గ్రహించినాను. మిత్రమండలి వారుతమ విజయములతోబాటు భారతదేశమును విదేశపరిపాలనా శృంఖలములనుండి విముక్తులను చేసిపోవలెను. విదేశీయుల జోక్యమేమీ లేకుండా స్వాతంత్ర్యము ననుభవించవలెయునని భారతదేశప్రజల అభిప్రాయము. జపాను వారేమి బ్రిటిష్ వారేమి యేదేశీయులైనను సరే భారతదేశమును ఆక్రమించి తీరుతుంది కాంగ్రెసువారి తత్వములో మూర్తీభవించి యున్నారు. ఈసంస్థ భారతీయులలో బాగుగా పాతుకొని పోయియున్నది.

ప్రపంచ [illegible] ఎవరికి [illegible] అట్లు [illegible] ఇప్పటి క్లిష్ట పరిస్థితులలో [illegible] వాగ్దానము వల్లనేమీ ప్రయోజనము లేదు. ప్రస్తుత పరిస్థితులలో యీ మహా భయంకర యుద్ధము ఆగిపోయి [illegible] ఏర్పడవలసిన అవసరము [illegible] యుద్ధము [illegible] అయితే దానికొరకు తయారీలు [illegible]

కాబట్టి వాస్తవముగా యుద్ధ కార్య [illegible] భారతీయుల కోర్కెలు తీర్చి తృప్తిపరచుటయే కావాలె. "ఇండియానుండి వెళ్ళండి" (Quit India) [illegible] అభిప్రాయాలను వివరించునటువంటి [illegible], దానికి భారత ప్రభుత్వము వారు అన్యాయముగాను నిరంకుశముగాను కల్పించిన విపత్తులకు [illegible] అర్థము లేదు. బ్రిటిషు

వారికిని తద్వారా మానవజాతి కంతటికిని శ్రేయస్సు కలిగేదిగా దీనిని [illegible]

నేను చేయవలసినది చేశాను, నేను బ్రిటిష్‌వారి స్నేహితుడనని అనుకొన్నందున, నాఅభిప్రాయము లను మీతో చర్చించుటకు నాకేమీ అభ్యంతర ముండకూడదు. ఈనిర్బంధములో నాకు మానవ అవసరములన్నియు అవసరముండానే సరఫరా అగుచున్నప్పటికిని లక్షలకొలది తోటివారుపుట్టెడు కూటికిలేక మలమలమాడిపోతుంటే నాకేమీ సుఖములేదు. నేను యిచ్చటినుండి బయటికిపోయి వారిలోపాటు బాధపడినప్పుడే నాజన్మము ధన్యమగునని భావించుచున్నాను.

ఇట్లు తమిశ్వాసి
యం. కె. గాంధి

... ...

వావెల్‌గారి జవాబు

వైస్రాయిక్యాంప్ (ఇండియా)
నాగపూర్ ఫిబ్రవరి ౨౮, ౧౯౪౪

ప్రియమైన గాంధిగారికి,

తాము ౧౭ ఫిబ్రవరి నాడు వ్రాసినజాబుకు నా కృతజ్ఞతలు. ఇప్పటికి మీరు ప్రభుత్వమునకు [illegible] సంజాయిషి జవాబువచ్చియుండును.

మీరు జాబువ్రాసిన దినముననే మీ పత్రికలలో శాసనసభయందు నాప్రసంగాన్ని చూచియుంటారనుకుంటాను. అదే నాఅభిప్రాయము గనుక మళ్ళీ విస్తృతము [illegible] మీరు దాన్ని [illegible] మీ అనుమానమును తొలగించుటకు దానిప్రతి నొకదానిని యిందువెంట పంపుచున్నాను.

ఈయవదను తీసుకొని, నాకరపుమండియు, నాభార్యతరఫుమండియు, మీభర్యమరణించి వియోగమునకై మాసంతాపమును తెల్పుచున్నాము. ఇన్ని సంవత్సరముల దాంపత్యానంతరము యీ నష్టపు బాధ ఎంతో మాకు తెలియును

మీవిశ్వాసి
వేవెల్

(సశేషము)

ఆంధ్ర మహాసభ మహాసభ మొదటి దినం తీర్మానాలు

విద్యా విషయం

నగరములో ప్రజల మాతృభాషకు ప్రధాన స్థానమిచ్చుచు, ప్రజలచే ప్రారంభింపబడిన ఆంధ్ర విద్యాలయ కార్యనిర్వాహక సంఘము వారిని అభినందించుచు వారి నాదర్శముగా నిలుకొని రాష్ట్రము నందిట్టి పాఠశాలలు విరివిగా స్థాపించుటకు ప్రజాసంఘములను హెచ్చరించుచున్నారు.

స్త్రీల ఆర్థిక హక్కులు

నేటి హిందూ ధర్మశాస్త్ర చట్టప్రకారం స్త్రీకి పుట్టింటిఆస్తిపై ఏలాటి హక్కు లేదు. దీనిచే సంఘమునందు స్త్రీలకుండవలసిన ప్రాథమిక స్వత్వములకే భంగం వాటిల్లునది కాక, ఆమె ఎన్నియో కష్టపరంపరలకు లోనగుచున్నది. కాన హిందూ ధర్మశాస్త్ర చట్టములు ఈ క్రింది విధముగా సవరించుటకై ఈ మహాసభ ప్రభుత్వమును కోరుచున్నది.

౧. కుటుంబవర, స్థిరాస్తులలో కుమారునికి దొరికిన భాగములో సగము కూతురికి కూడా లభించవలయును.

౨. సమిష్టి కుటుంబములో మొగసంతానము లేని వితంతువుకు తన భర్తయొక్క పూర్తిభాగముపై హక్కు లభించవలెను.

సాంఘికం

విద్యావ్యాప్తి సాధ్యమగుటకై ప్రజలు [illegible] బాల్యవివాహ నిషేధశాసనమును వెంటనే [illegible] ప్రభుత్వమువారిని కోరుచున్నను.

ఆంధ్ర విద్యాలయము

౧౨ తారీఖునాటి నుండివరకు ఈక్రింది దాతలు సిద్దంబరుబజారు వారు నెలచందాదారులుగా చేరియున్నారు.

దబ్బడి భూమయ్య నారాయణగారు ౧ రూ పమ్మరాజు చందయ్యగారు ౧ రూ. పుప్పాల బాలయ్యగారు ౧ కేవరి సత్తయ్యగారు ౧ రూ కూరసుబ్బయ్యగారు ౧ రూ శ్రీపతి రంగయ్యగారి ఫరం ౧ రూ పందిరి పుండరీకంగారు ౧ రూ బిజ్జాల వీరయ్యగారు ౧ రూ కే. బుచ్చయ్యగారి బాలయ్యగారు ౧ రూ కే. వెంకయ్య కృష్ణయ్యగారు ౧రూ రాజయ్య మల్లయ్యగారు ౧రూ బట్టి కిష్టయ్యగారి నారాయణగారు ౧రూ వీర్ల రామచంద్రారెడ్డిగారు (జూకల్లు) ౧రూ (వీరు ౧౨రూ॥ ఒక సం॥ చందా ముందుగా శ్రీ కొత్తూరి సీతయ్యగారి ద్వారా పంపినారు,) డాక్టరు పీ. వీ. రమణయ్యగారు సంవత్సరానికి ౧౦ రూ॥ ఇచ్చినారు. రామయ్య జోషీగారు (మషీరాబాదు) నెలకు ౧రూ చొప్పున పైవారు నెలచందాదారులుగా చేరి సహాయపడినారు,

శ్రీమతి అక్కినేపల్లి జానకిరామరావుగారు తమ వాగ్దత్తమైన మిగతపగం అనగా ౨౫౦ రూ॥ ఇచ్చినారు. రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారు తమ వాగ్దత్తమైన ౫౦౦ రూ॥ [illegible] చిరి. శ్రీ మిట్టా లక్ష్మీనరసయ్యగారు ౧౦౦ రూ॥ శ్రీ గొల్లాల వెంకయ్యగారు మున్నూరు వాసులపక్షాన ౧౧౬ రూ॥ వాగ్దత్త ప్రకారమిచ్చివేసిరి ౧రూ ౩రూ ౫రూ రసీదులను వ్యయించుటకై తీసుకొనిపోయిన మిత్రులు చాలామంది ఇంతవరకు వసూళ్లు చేసి పైకము పంపలేదు. అట్టి వారు తొందరగా పైకమును పంపుదురని ప్రార్థించుచున్నాము. ఇంకను రసీదులను అమ్మి సహాయపడదలచినవారు అనుగ్రహించి కార్యదర్శి ప్రతాపరెడ్డి వద్దనుండి రసీదులను పొంది సహాయపడగలరు. నెలచందా లిచ్చిన దాతలకును విరాళము లిచ్చిన దాతలకున్నూ పాఠకవర్గము వందనములర్పించి కృతజ్ఞతను తెలుపుకొనుచున్నారు.

వల్లూరి బసవరాజు,
సు. ప్రతాపరెడ్డి.

సాహెబ్జాదాల వర్గం

"ఈ వర్గమువారున్నూ తమ చర్యలు మంచి విగా లేనందున విద్యాబుద్ధుల ఆర్హతలులేనివారై నందున అందరున్నూ వీరిని వేలుపెట్టి చూపుచున్నారు. వీరున్నూ తమఖర్చుల సంస్కరించుకొనవలెను. లేకుంటే ప్రపంచపు మార్పుల దెబ్బలనుండి వీరు తప్పించుకోజాలరు. వీరున్నూ ఒక "యూనియన్" ఏర్పాటు చేసుకొని పని మొదలుపెట్టవలెను. అట్లా చేస్తే దాని ఫలితాలు మంచివిగా ఉండవు. ఈ దినాలలో ప్రతివర్గం తన తనరక్షణను చేసుకొనుచున్నది. మబ్బుకనపు నిద్రనుండి మేల్కొనుచున్నది" అని ము- ఘ- వ- నిజాం ప్రభువులుంగారు ౧౮ అమర్దాదు నాటి మదీనా దక్కన్ పత్రికలో తెలిపినారు.

ఇండియాలో రైళ్ళ నిర్మాణం

క్రొత్తడిల్లీ జూన్ ౧౫

భారతదేశము నందు రైళ్ళను నిర్మించుటకై ప్రభుత్వమువారు తీవ్రముగా ఆలోచిస్తున్నారు. ఈ కార్యాన్ని పూర్తిగా ప్రజలకు యిచ్చి వేయనయినా, లేక ప్రభుత్వమువారి భాగము గూడ [illegible] ఆలోచనలలోయున్నది యిప్పటి విచారణలో యున్నది,

ఈ సంవత్సరములో 'టాటా' వారితో ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచున్నవని గూడా తెలియుచున్నవి

మోటార్ల ఫ్యాక్టరీ

బొంబాయి, జూన్ ౧౫

భారతప్రభుత్వము వారు, వాల్‌చంద్ హీరాచంద్ మోటారు కంపెనీవారికి మోటారుకారుల నిర్మాణముచేసే కంపెనీ స్థాపించుటకై మూలధనమును [illegible] ప్రోగుచేయు అధికారమును నిచ్చినారు

నౌకర్ల రాతబ్ కార్డులు

మీరునౌకరీమాని చేసిన మొదలవారి రాతబ్‌కార్డువారికిఇచ్చి వేయండి ఒకసారి వారుతన రాతబ్‌కార్డు తీసికొకుండా వెళ్ళిపోయినచో వారిరాతిబ్ బందీకార్డు రాతబందీ ఆఫీసులో ఇచ్చివేయండి.

క్రొత్తనౌకరును పెట్టినప్పుడు వారిరాతబ్ అడిగితీసు కోండి. వారినిగూర్చి వివరములు పంపిమీహల్ఖా ఆఫీసునుండి కార్డును తీసికోండి.

తమపాత నౌకర్లను తీసివేసిఆకార్డులనుఉపయోగించుచున్న వారిని గూర్చి పోలీసువారుపతాతీయుచున్నారు.